'కల్యాణలక్ష్మి' దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- నర్మెటలో 66 మంది, జనగామలో 82 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నర్మెట/జనగామచౌరస్తా, సెప్టెంబర్5: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఆదర్శవంతమైన కల్యాణలక్ష్మీ పథకాన్ని అమలు చేశారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో 66 మంది లబ్ధిదారులకు గురువారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఆడ బిడ్డల వివాహ ఖర్చుల నిమిత్తం కేసీఆర్ మొదట రూ. 50 వేలతో ప్రారంభించి నేడు రూ.100116 వరకు పెంచారని అన్నారు. నియోజ కవర్గంలోని అన్ని చెరువులకు గోదావరి జలాలు అందించాలని ప్రభుత్వాన్ని నిలదీయ డంతో రిజర్వాయర్లకు నీటిని అందించారని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం తన నియోజకవర్గ ప్రజలకు నీలిమ ఆసుపత్రిలో పార్టీలకతీతంగా ఉచిత చికిత్స అంది స్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, జనగామ వ్యవసాయ మార్కెట్ కమటీ మాజీ చైర్మన్లు గాడిపల్లి ప్రేమలతారెడ్డి, బాల్దె సిద్దిలింగం, బండ పద్మ, మండల పార్టీ అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్, తాళ్ల సురేష్ రెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖ, కౌన్సిల ర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. తహసీల్దార్లు మహిపాల్‌రెడ్డి, వెంకన్న, ఇన్‌చార్జి ఎంపీ డీవో అరవింద్ చౌదరి, ఆర్ఐ సాయిబాబా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగరావు, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్‌నాయక్, నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, ఎండీ గౌస్, నీరేటి సుధాకర్, ఆమెడపు కమలాకర్ రెడ్డి, రామిని శివరాజ్, ప్రజ్ఞపురం అంజయ్య, ఇట్టబోయిన రమేశ్, ముప్పిడి ప్రతాప్, పండుగ మల్లేశం, పిట్టల రాజు, నక్కల రవి, జోజిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, అనుబంధ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



నర్మెట: లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నర్మెట, సెప్టెంబర్5: మండలంలోని వెల్దండ, అమ్మాపురం గ్రామానికి చెందిన బాలగోని రాజు, నర్సింగరావు, చెక్కిళ్ల వెంకటేశ్వర్లుకు మంజూరైన రూ.1,50,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ గురువారం ఆయా గ్రామాల్లో బాధిత కుటుంబసభ్యులకు అందించారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన మడిపెద్ది శ్రీనివాస్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డికి తెలుపగా ఆయన అధ్యక్షు డు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ద్వారా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2,50,000 ఎల్‌వోసీ పత్రాన్ని గురువారం వారి కుటుంబసభ్యులకు హైదరాబాద్‌లో అందించారు.

గణేశ్ మండపాలకు అనుమతి తప్పనిసరి

బచ్చన్నపేట, సెప్టెంబర్5: గణపతి మండపాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకో వాలని ఎస్సై సతీశ్ అన్నారు. వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించే ప్రతి ఒక్కరూ Policepotaral.tspolice.gov.in ఆన్‌లైన్‌లో పోలీస్‌స్టేషన్‌కు రాకుండానే దర ఖాస్తులు చేసుకోవచ్చన్నారు. పోలీసులు పెట్రోలింగ్ వచ్చిన్నప్పుడు ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసిన కాపీని చూపిస్తే సరిపోతుందని అన్నారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల సేకరణ

రఘునాథపల్లి, సెప్టెంబర్5: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన ప్రజల ను ఆదుకునేందుకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమం త్రి సహాయ నిధికి అందజేసేందుకు విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పేర్ని ఉషా రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోటకూరి రమేశ్‌యాదవ్, జీడికంటి రాజకుమార్, గుగు లోత్ కొమురెల్లి, మహ్మద్ యాకూబ్‌పాషా, కడారి రవి పాల్గొన్నారు.

నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత

దేవరుప్పుల, సెప్టెంబర్5: మండల కేంద్రంలోని పాన్ డబ్బా నిర్వాహకుడు బాబు నవీన్ ఇంట్లో గురువారం ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. మూడు బ్యాగుల్లో నిల్వ ఉంచిన రూ. 19 వేల విలువగల గుట్కా ప్యాకెట్లు లభించాయని, నవీన్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగించుకోవాలి

పాలకుర్తి, సెప్టెంబర్5: అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు, గర్భిణులకు పౌష్టి కాహారం అందిస్తున్నారని, వీటిని స్వదినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సహారా బేగం తెలిపారు. గురువారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రం(1)లో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వా డీ టీచర్ ఆకుల గీత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జనగామలో ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే పల్లా, కలెక్టర్ రిజ్వానా బాషా తదితరులు, దేవరుప్పుల జీజేసీలో డీఐవో జితేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న విద్యార్థినులు,

స్టేషన్‌ఘన్‌పూర్: మీదికొండ అంగన్‌వాడీ టీచర్ మంగను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గొప్ప మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం
- 75 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
- పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు
- ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా వేడుకలు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 5: సమాజంలో గొప్ప మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులు అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో విద్యా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా, విశిష్ట అతిథిగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్‌సింగ్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని, ఆలో చలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి రోల్ మోడల్ ఉపాధ్యాయుడు అని కొనియాడారు. పేద విద్యార్థు లకు మెరుగైన విద్యా బోధన అందించి వారి భవిష్యత్‌ను తీర్చి దిద్దాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థులకు మొదటి గురు వులని, ఉపాధ్యాయులు స్ఫూర్తి ప్రదాతలన్నారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక గౌరవం ఉందన్నారు. విద్యా బోధన సవాలుతో కూడు కున్నదని, దానికి సహనం, ఓర్పు, సమయస్ఫూర్తి ఉండాల న్నారు. ఈ విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో విద్యా

చిల్పూరు: ఫతేపూర్‌లో ఉత్తమ ఉపాధ్యాయురాళ్లకు సన్మానం

ర్థులు 10/10 జీపీఏ సాధించేలా ప్రణాళిక అమలు చేయాల న్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు 75 మంది ని శాలువా, మెమెంటో, ప్రశంసాపత్రంతో సన్మానించారు. పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఫ్యూచర్ ఓటర్స్ స్కిట్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ విజేతలైన విద్యార్థులకు రూ.10 వేలు, రూ.5 వేల చొప్పున నగదు బహుమతి అంద జేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

పలకలు, బలపాలు పంపిణీ

నర్మెట: సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండ ల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మాజీ వార్డు సభ్యుడు పొన్నం బాలకృష్ణ విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యా ర్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వరూప, రాణి, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

లింగాలఘనపురం/స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్: జిల్లాస్థా యిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని జనగామ లో సన్మానించారు. ఇందులో కొండయ్య(నేలపోగుల), వెంక టే శ్వర్‌రెడ్డి, కృష్ణవేణి(కుందారం), సమ్మక్క(కుందారం), శ్రీని వాస్(లింగాలఘనపురం, అలెగ్జాండర్(పటేలుగూడెం), జ్యోతి(కస్తూర్బా), లక్ష్మణ్(చిక్కులోనిగూడెం), స్టేషన్ ఘన్‌పూ ర్ జడ్పీ హైస్కూల్‌కు చెందిన సీహెచ్ రవీందర్, బీ సంధ్యా రాణి(కోమటిగూడం ఎంపీయూపీఎస్), వీ లింగమూ ర్తి(తా టికొండ జడ్పీ హైస్కూల్), మనోహరి(పొనూర్ ఎంపీ యూ పీఎస్), లలితకుమారి(చాగల్ జడ్పీ హెచ్), టీ మానస (కేజీబీ వీ), జే లచ్చిరాం(ట్రైబల్ వెల్ఫేర్ పీడీ), గోలి తిరుపతిరెడ్డి (మాదాపురం పీఎస్), వీ శ్రీనివాస్(కూనూరు పీఎస్), టీ కిరణ్‌కుమార్(మోడల్ స్కూల్), ఎన్ కుమార్(జఫర్‌గఢ్ హైస్కూల్, పీ మనోహర్ కుమార్(తిడుగు హైస్కూల్), టీ సుధాకర్(హిమ్మత్‌నగర్ పాఠశాల) ఉన్నారు. వీరిని పీఆర్‌టీ యూ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డీ శ్రీకాంత్, ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం అదికారులు మహేందర్, జానీ నాయక్, ఉపాధ్యాయులు అభి నందించారు. అదేవిధంగా జఫర్‌గఢ్ మండలంలోని తిడుగు పాఠశాల ఉపాధ్యాయుడు కుందూరు సుధాకర్ రాష్ట్రస్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు తీసుకున్న సందర్భంగా మండల నోడల్ అధికారి ఎండీ ఫర్వేజ్, ఉపాధ్యాయ సంఘా ల బాధ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థులకు అతిథి భోజనం

దేవరుప్పుల: సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపా ధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హెచ్ఎం అంబటి అంజయ్య తన సొంత ఖర్చులతో విద్యార్థులకు మ ధ్యాహ్న భోజనంలో చికెన్, బిర్యానీతోపాటు, స్వీట్లు వడ్డించా రు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, నాగమణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కొలిపా క భాస్కర్ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించ గా, ముఖ్య అతిథిగా డీఐవో జితేందర్‌రెడ్డి హాజరై మాట్లాడా రు. విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదిగితేనే ఉపాధ్యాయుడికి పేరు వస్తుందన్నారు. అనంతరం డీఐవోతోపాటు అధ్యాపకు లను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్ అరుణాకర్, అధ్యాపకులు రాధి క, చైతన్య, రహీమున్నీసా, హరిత, రవీందర్, సుమ, మహేశ్, ఉదయ్, లైబ్రేరియన్ అనురాధ, వెంకటేశ్వర్లు ఉన్నారు

ఆదర్శ ఉపాధ్యాయుడు చుక్కా రామయ్య

పాలకుర్తి: ఆదర్శ ఉపాధ్యాయుడు చుక్కా రామయ్య అని కవి, విశ్రాంత నవోదయ అధ్యాపకుడు డాక్టర్ శంకరమంచి శ్యామ్‌ప్రసాద్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని చుక్క రామయ్య నివాసంలో ఆయనను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి చుక్కా రామయ్య చేసిన సేవల్ని కొనియాడారు.

జిల్లావ్యాప్తంగా ఘనంగా వేడుకలు

చిల్పూరు/బచ్చన్నపేట/తరిగొప్పుల, జఫర్‌గఢ్/రఘునా థపల్లి: చిల్పూరు మండలంలోని ఫతేపూర్ ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. జిల్లాస్థాయి ఉత్త మ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన హెచ్ఎం సరోజనను ఉపా ధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజని, ఫాతిమారాణి, స్వర్ణలత, రమేశ్ పాల్గొన్నారు. బచ్చ న్నపేట మండలంలోని బండనాగారంలో బదిలీపై వెళ్లిన, ప్రస్తుత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గ్రామాని కి చెందిన చల్ల సురేందర్‌రెడ్డి విద్యార్థులకు చికెన్‌తో భోజనం అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం సిద్ధయ్య, ఉపాధ్యా యులు రాజేందర్, సుజాత, అంగన్‌వాడీ టీచర్ సుంకోజు రజిత, ఆయా వెంకటమ్మ. అటెండర్ నర్సయ్యను సత్కరించా రు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. తరిగొప్పుల మండలం

లింగాలఘన్‌పూర్: ప్రశంసా పత్రాలతో ఉత్తమ ఉపాధ్యాయులు

రఘునాథపల్లి: హెచ్ఎంను సన్మానిస్తున్న విద్యార్థులు

లోని జిల్లా స్థాయికి ఎంపికైన తీగల బయ్యన్న, జోసఫ్, జ యేందర్, ఎల్లయ్యలకు శాలువాలు కప్పి సన్మానించారు. జఫర్‌గఢ్ మండలంలోని హిమ్మత్‌నగర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్క రించారు. కూనూరులో మండల నోడల్ అధికారి ఎండీ ఫర్వేజ్, మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ డీ శ్రీకాంత్, కేజీబీవీ లో స్పెషలాఫీసర్ స్వప్న, ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రఘునాథపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం జాన్ రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు సంతోష్‌రెడ్డి, మాధవి, అన్నపూర్ణ, పుష్ప, సురేశ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. స్టేషన్‌ఘ న్‌పూర్ మండలం మీదికొండలోని 1వ అంగన్‌వాడీ టీచర్ పొన్నం మంగను ఎంపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు సన్మా నించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కుమార్, లక్ష్మా రెడ్డి, వెంకటయ్య, పీఈటి గజ్జెల రాజు పాల్గొన్నారు.

అమరవీరులను స్మరించుకోవాలి: సీపీఎం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 5: సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 6 నుంచి 17వ తేదీ వరకు జిల్లావ్యా ప్తంగా అన్ని గ్రామాల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ పోరాట వక్షోత్సవాల కార్యక్రమాలను జరుపుకోవాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్య లు అబ్బాస్ పిలుపునిచ్చారు. మండలంలోని తమ్మడపల్లిలో అమరవీరులు బెల్లంకొండ రామ చంద్రయ్య, మట్టి నర్సయ్య స్తూపాల వద్ద వారికి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను సన్మానించారు. సెప్టెంబర్ 10న వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పెద్ద ఎత్తున జరుపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజయేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, బండకింది బాలనారాయణ, మిన్నలాపురం ఎల్లయ్య, రామగళ్ల అశోక్, ఎడబో యిన రవీందర్ రెడ్డి, బైరగోని బలరాములు, తాడూరి వెంకటమ్మ, నాయకులు జేరిపోతుల రవీందర్, కడుదుల సిద్దయ్య, గోలకొండ రాజయ్య, భిక్షపతి, అబ్బసాని మల్లయ్య, సుంచు కిష్టయ్య, మానుపాటి నరసింహులు, మోత్కూరి ఎల్లమ్మ, దుర్గమ్మ, బైరగోని జయమ్మ, పయ్యా వుల శ్రీలత, కడప లక్ష్మి, జేరిపోతుల ఇంద్ర, బాదం ఎల్లమ్మ, మాచర్ల మమత పాల్గొన్నారు.

సాయుధ పోరాట అమర వీరులకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నేడు జనగామకు సుద్దాల అశోక్ తేజ

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 5: ప్రముఖ సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ శుక్రవారం జిల్లాకు రానున్నారు. పట్టణంలోని కెమిస్ట్ భవన్‌లో సాయంత్రం 6 గంటలకు ఆయన రచించిన 'శ్రీ శూద్ర గంగావతరణం' అనే స్వీయ కావ్య గానం కార్యక్రమంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. గురువారం అంబేద్కర్ చౌరస్తాలో కావ్య గానం ప్రచార వాల్ పోస్టర్లను కవులు, కళాకారులు కలిసి ఆవిష్కరించారు. విజయవంతం చేయాలని నిర్వాహకుడు శ్రీనివాస్, సమన్వయకర్త పొట్టబత్తిని భాస్కర్ పేరొన్నారు. కార్యక్రమంలో పద్మశా లి అఫీషియల్స్ అండ్ ప్రొఫెష నల్స్ అసోసియేషన్ ప్రతినిధులు దోర్నాల వెంకటే శ్వర్లు, మంతెన వీరనర్సయ్య, దేవరాజు, కవులు, కళాకారులు కృష్ణ, సోమనర్సింహా చారి, ప్రభాకర్, రామకృష్ణ, ఆంజనేయులు, లక్ష్మణ్, సాయికిరణ్ పాల్గొన్నారు.

సదరం శిబిరానికి స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 4: ప్రతి నెలా నిర్వహించే దివ్యాంగుల సదరం శిబిరానికి అర్హులైన వారు మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి ఎన్ వసంత గురువారం ఒక ప్రకటనలో తెలిపా రు. సదరం సర్టిఫికెట్ రెన్యువల్ అవసరమైన దివ్యాంగులు శుక్రవారం మధ్యా హ్నం 12 గంటలకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. కొత్తవారికి ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఆర్థోపెడిక్ దివ్యాంగులైన 420 మంది కొత్తవారికి, 40 మంది రెన్యువల్స్‌కు ఈ నెల 10, 12, 17, 19, 24, 26 తేదీల్లో సదరం శిబిరం ఉంటుందన్నారు. దృష్టిలోపం(వీఐ) దివ్యాంగులైన 35 మంది కొత్తవారికి, ఐదుగురు రెన్యువల్స్‌కు ఈ నెల 20న శిబిరం ఉంటుందని తెలిపారు. వినికిడి లోపం కలిగిన (హెచ్ఐ) దివ్యాంగులు 40 మంది కొత్తవారికి, 20 మంది రెన్యువల్స్‌కు ఈ నెల 27న సదరం శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడిగా ప్రమోద్ రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబర్ 5: పీఆర్‌టీ యూ టీఎస్ స్టేషన్ ఘన్‌పూర్ మండల అధ్యక్షుడిగా గీరెడ్డి ప్రమోద్‌రెడ్డి ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జడ్పీ హై స్కూల్ ఆవరణలో మండల నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. తాటికొండ జడ్పీ హై స్కూల్‌లో పీడీగా పని చేస్తున్న గీరెడ్డి ప్రమోద్ రెడ్డిని రెండోసారి ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వీ రఘు, అసోసియేట్ అధ్యక్షుడిగావీ రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడిగా సదామోహన్, మహిళా ఉపాధ్యక్షురాలిగా డీ మంజుల, మహిళా కార్యదర్శిగా వీ లలిత, కార్యదర్శిగా మధుబాబు ఎన్నికయ్యారు. ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు కే మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎల్లారెడ్డి, ఎన్నికల అధికారులుగా బీ రాంబాబు, రాజుసురేందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వీ మల్లారెడ్డి, కే ప్రకాశం, లక్ష్మీప్రసాద్ హాజరయ్యారు.

ప్రమోద్‌రెడ్డి, వీ రఘు

డీటీ హరిప్రసాద్‌కు తహసీల్దార్‌గా ఉద్యోగోన్నతి

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 5: జఫర్‌గఢ్ డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్ తహసీల్దా ర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ప్రమోషన్ పై సూర్యాపేట జిల్లాకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

చిల్పూరు, సెప్టెంబర్ 5: మండలంలోని ఫతేపూర్ గ్రామానికి చెందిన గుగు లోత్ జుమాని బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా, దహన సంస్కారాల కోసం యువసేన యూత్ ఆధ్వర్యంలో గ్రామస్తులు వాట్సాప్ గ్రూప్‌లో ఆర్థిక సా యం కోసం చందాలు వసూలు చేసి రూ. 20 వేలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. బాపునాయక్, బాలూనాయక్, చింతల భాస్కర్, గుగులోత్ ప్రేమ్, భూక్యా తిరుపతి, గుగులోత్ మధు, భీమగోని రాజు గౌడ్, సిద్దుల రవి, భూక్యా సంజీవ, భూక్యా కుమార్, భానోత్ భిక్షపతి, వడ్లూరి కనకా చారి, వెంకట్ తదితర ఆర్థిక సాయం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.

NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

దేవరుప్పుల, సెప్టెంబర్5: తోటి స్నేహితుడు మృతి చెందగా, తామున్నామంటూ పూర్వ విద్యార్థులు ఆర్థికసాయాన్ని అందించి ఆదర్శంగా నిలిచారు. దేవరుప్పులలో వారం రోజుల క్రితం యువకుడు జోగు శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకోగా, అతనితో పాటు 2010 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం తమ వంతు సా యంగా రూ. 22 వేలు తల్లిదండ్రులకు అందించారు. కార్యక్రమంలో స్నేహితులు షేక్ పోలర్, కొండా నాగరాజు, అలుక సందీప్, వడ్డే మధు, చింత ప్రశాంత్, లొడంగి నరేశ్, తోటకూరి సంతోష్, మహేశ్, పర్రెపాటి అనిల్, నరేశ్, సంతోష్, స్వామి, శేఖర్, ఐలయ్య, ప్రశాంత్, మధు,రాజు, సురేవ్, కిరణ్ ఉన్నారు

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జనగామ రూరల్, సెప్టెంబర్5: సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకో వాలని మండల వైద్యాధికారి ఉల్లెంగుల ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని ఎల్లంల గ్రా మంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏఎన్ఎం హఫీజా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుమారుడి జ్ఞాపకార్థం మైక్ సెట్ బహూకరణ

జనగామ రూరల్, సెప్టెంబర్5: మండలంలోని చంపక్ హిల్స్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు తన కుమారుడు జ్ఞాపకార్థం లక్ష్మణ్‌నాయక్ రూ. 30వేల విలువైన మైక్ సెట్ బహూకరించారు. సామాజిక వేత్త, జర్నలిస్టు శ్రీభాష్యం శేషాద్రి, హెచ్ఎం లచ్చిరాం, ఎల్‌హెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్వామీనాయక్, జిల్లా అధ్యక్షుడు నరేశ్‌నాయక్, ఉపాధ్యాయులు వాసు, రత న్‌సింగ్, జయరాం, రాములు, వీరన్న, స్వరూప, హరిచంద్ర, స్వాతి, సారయ్య, పరమేశ్వర్ పాల్గొన్నారు.

తెలుగు వర్సిటీకి సోమనాథుడి పేరు పెట్టాలి

పాలకుర్తి,సెప్టెంబర్5: తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనా థుడి పేరు పెట్టాల